ఆంధ్రజ్యోతి
హైదరాబాద్ 20 పేజీలు
ఆదివారం 28-7-2013

Page No:08

# సునామీ కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులు



విద్యార్థులకు సునామీ కేంద్రం ప్రాముఖ్యాన్ని వివరిస్తున్న కోఆర్డినేటర్

షాపూర్‌నగర్ : కుత్బుల్లాపూర్ శివారు ప్రగతినగర్ సమీపంలో గల సునామీ కేంద్రం (ఇన్‌కాయిస్) శనివారం ఆవిర్భావ దినోత్సవం కావటంతో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థుల సందర్శనకు అనుమతి ఇచ్చారు. సునామీ కేంద్రం పనితీరు, సునామీ వచ్చేముందు సూచనలు, సముద్రతీర ప్రాంతాలలో అధికంగా చేపలు దొరికే ప్రదేశాలు, సంక్షిప్త సమాచారం నిక్షిప్తం చేసే పెద్ద కంప్యూటర్, శాటిలైట్ డేటా రిసెప్షన్ సెంటర్ వివరాలను విద్యార్థులకు కేంద్రం కోఆర్డినేటర్స్, ల్యాబ్ ప్రజెంటర్స్ వివరించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్‌లు దుష్యంత్, శ్వేత, రామకృష్ణ ఫణి, పి. రవికుమార్, జి.వల్లేష్, హరికుమార్, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.